వృద్ధాప్యంలోకూడా
బ్రతుకును
నందనవనం చేసుకునే
జీవిత పాఠం!

# పొద్దుకుంకేవేళ

చిట్టారెడ్డి
సూర్యకుమారి
కథ

సూర్యుడు పుట్టి ప్రపంచం వయస్సు మరో రోజు పెంచాడు. ప్రతిరోజు తూర్పు నుంచి పచ్చిమానికి ప్రయాణం. అదే బాట, అదే ప్రయాణం. విరామం లేదు, విసుగు లేదు.

సూర్యుని వెలుగులో బ్రతికే మానవుని జీవితం— అలాగే వుంది.

కాఫీ త్రాగుతున్న అంబరీష్, పనితొందరలో ఇల్లంతా తిరుగుతున్న భార్యను చూస్తూ అనుకున్నాడు. సూర్యుడు రాకముందే లేచి పనిమొదలుపెట్టి భర్త, పిల్లలకి కావలసినవి అమర్చి వారు బయటకు వెళ్లాక, రొటీన్‌గ వుండే వంటపని, ఇంటిపని, నిద్రపోయాక మళ్లీ లేవటం...

అంబరీష్ దీర్ఘంగా నిట్టూర్చాడు.

ఆ నిట్టూర్పుని కూడా పసికట్టిన ఆమె, ''ఏమిటి'' అన్నట్లుగా దగ్గరకు వచ్చి నిల్చుంది. కొన్ని విషయాలు మాటల్లో చెప్పలేము, చెప్పి నమ్మించలేము. అందుకే 'కాఫీ బాగుంది' అన్నాడు.

భర్త చెప్పాక నమ్మాలి మరి, కాఫీ కప్పు అందుకుంది.

భార్యకు 'టాటా' చెప్పి ఆఫీస్‌కు బయలుదేరాడు. తలుపు చాటు నుంచి తను వెళ్లడం చూస్తుంది. మలుపు తిరిగే ముందు ఒక్కసారి వెనక్కి తిరిగి చూశాడు అంబరీష్.

ఈ ప్రపంచమే ఒక పెద్ద పాఠశాల. ఒక్కొక్క మనిషి జీవితం ఒక్కొక్క పాఠం.

అంబరీష్ ఆఫీసుకు వెళ్లే దారిలో ఒక డాబా ఇల్లు వుంది. ప్రహరీ గోడకు



ఆనుకుని పూల మొక్కలున్నాయి. గేటుకు పైన సన్నజాజి తీగెలు అల్లుకున్నాయి. గేటు దగ్గరకు వస్తూనే చక్కని సువాసన వేస్తుంది. వరండాని గ్రిల్స్‌లో బిగించి వుండటంతో ఇల్లు గట్టిగా, దిట్టంగా ఉందనిపిస్తుంది.

కంటికి యింపుగా వున్న ఇళ్లని నిదానంగా తరచి, తరచి చూస్తాడు. ఎప్పటికైనా తను స్వంత ఇల్లు కట్టుకోవాలి కదా!

ఆ ఇంట్లో తనను ఆకట్టుకున్న దృశ్యం మరొకటి వుంది. వరండాకి ఇవతల చివరగా మంచం, మంచంలో పడుకున్న వ్యక్తి, పైన సన్ షెడ్ ముందు కొబ్బరి చెట్టు నీడ అన్ని ఋతువుల్లో అతను ఆ మంచాన్ని ఆశ్రయించి ఉండటం గమనించాడు.

ఆ సంవత్సరం చలి ఎక్కువగా వుంది. వెచ్చగా గదుల్లో పడుకున్నవారు కిటికీలు కూడా బిగించుకున్నారు. అంత చలిలో కూడా అతను ఆరు బయట ఆ మంచంలోనే ఉన్నాడు.

అవి దీపావళి రోజులు. అందరి లోగిళ్ల రంగు రంగుల రంగవల్లికలతో కళకళలాడుతున్నాయి.

ఈ డాబా ఇల్లు కూడా దీపాలంకరణతో శోభిల్లుతుంది. చెట్లకు కూడా చిన్నచిన్న రంగుల బల్బులు అలంకరించి వున్నాయి. చీకటిలో చూడాలి వాటి అందం; ఆ ఇల్లే కాదు వీధి కూడా పరిశుభ్రంగా వుంది.

ఎక్కడ చూసినా పండుగ సందడి.

అంబరీష్ యధాలాపంగా లోపలికి చూశాడు. మంచంపై వుండే వ్యక్తి కోసం.

మంచం లేదు, అతను లేదు గుండె బాధగా కొట్టుకుంది.

అప్రయత్నంగా ఆ ఇంటి ప్రక్కకు వెళ్లాడు.

ఆ మంచం సంధులోకి మార్చబడి వుంది.

ఈ రోజు అతను కూర్చోని ఉన్నాడు.

ఆ వృద్ధుని శరీరం ఒకప్పుడు ఆరోగ్యంగా, అందంగా వున్నట్లు, శరీరచ్ఛాయలో కనుపిస్తున్నాయి.

వృద్ధాప్యం కంటే మరేదో బాధ అతన్ని అహర్నిశలు కృంగదీస్తున్నట్లు వంగిపోయి వున్నాడు. అతనిలో అనారోగ్యం సూచనలేవీ కానరాలేదు.

తెల్లని జుట్టు, తీరైన ముక్కు చూస్తుంటే తన నాన్నగారు గుర్తుకు వచ్చారు. తనవెవ్వరో చూస్తున్నట్లు అనిపించిందేమో తాతగారు తలెత్తి చూశారు. అంబరీష్ చప్పున తల తిప్పుకోలేక పలకరింపుగా నవ్వాడు. పరిచయస్తుడిలా "బాగున్నావా" అని పలుకరించాడు.

ప్రహరీకి అవతలవైపున్న అంబరీష్.

తాతగారు తలవూపుతూ "పైవాని పిలుపు కోసం ఎదురు చూస్తున్నాను" కళ్లు పైకెత్తాడు.

"ఇంట్లో ఎవ్వరు లేరా"

అబ్బాయి ఊరెళ్లినట్లున్నాడు. కోడలు వాళ్లు పేరంటానికెళ్లారేమో

తను తలచినట్లు ఆ వృద్ధుడు అనాధ కాదు, వదిలించుకోలేని బీద చుట్టం కాదు. ఆ డాబా ఇంటికే పెద్దాయన ఇంటాయనకి తండ్రి!

"ఇంత చలిలో కూడా మీరు.. బయట వున్నారు" అన్నాడు. ఆదరణ, ఆప్యాయత వుంటే ఆ వృద్ధునికి నూరేళ్ల జీవిత వుందనిపించింది.

"ముసలి బ్రతుకు ఎవ్వరికి ఇబ్బంది కలిగించకూడదు. ఇక్కడే అలవాటైపోయింది. మనిషి శరీరం చిత్రంగా నిర్మించబడింది. ఏ కాలానికైనా పరిస్థితులకనుకూలంగా బ్రతకటం నేర్చుకుంటుంది— అంత సులభంగా చచ్చిపోదు.

"నీకు తల్లిదండ్రి వున్నారా" వృద్ధుడు ప్రశ్నించాడు.

అంబరీష్ "లేదు" అన్నట్లుగా తలవూపాడు.

"అదృష్టవంతులు" తాతగారు అన్నారు

అంబరీష్‌కి తాత పరిస్థితి ఏమిటో గ్రహించాడు.

వృద్ధాప్యంలో ఎవ్వరి మీద ఆధారపడకూడదు. భారంగా వుండకూడదు!

ఊరంతా దీపావళి కాంతులతో వెలిగిపోతుంది. రైతన్నలు ఏరువాకసాగుతున్నారు. తమ కష్టం ఫలించాలని వరుణదేవునికి ప్రణమిల్లుతున్నారు.

కానీ తాతగారి మనస్సును చీకటి కప్పేసింది.

* * *

అంబరీష్ త్వరగా ఇంటికి వచ్చాడు. అప్పటికే భార్య దాక్షాయణి, స్నానంచేసి ఇస్త్రీ చీర కట్టింది. కనకాంబరం జరీ చీరలో దాక్షాయణి బాగుంది. తలలో తురిమిన పూలు క్రొత్త అందాన్నిస్తున్నాయి. మరో మగాడి దిష్టి తగలకుండా నొసటన బొట్టు, కళ్లకి కాటుక రేఖలు...

దాక్షాయణి రోజూ చేసుకునే అలంకరణ అయినా ఈ రోజు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. అవి లేకుండా వుంటే ఆమె ఎలా వుంటుంది. అంబరీష్ ఆ వూహనే భరించలేకపోయాడు. 'తను లేకుంటే దాక్షాయణి ఎలా బతుకు సాగిస్తుంది' అన్న ఆలోచన అంబరీష్‌ను పీడించసాగింది.

ఆ రోజు అంబరీష్ ఆఫీసు నుంచి వస్తూ వుంటే ఒక వృద్ధురాలు సంచి చేత పట్టుకొని చెట్టుక్రింద కూర్చొని వుంది.

ఖిన్నురాలైన ఆమెను కోడలుకొట్టి ఇంటి నుంచి తరిమివేసింది. దాచుకున్న సొమ్ము పండుగకని కూతురికిచ్చింది, అది ఆమె చేసిన నేరం.

ఆమె సొమ్ము ఆమె ఇష్టప్రకారం చేసుకునే స్వతంత్రం లేదు.

## హిందూమతం

ఈ మతాన్ని ఏ ప్రవక్త స్థాపించలేదు. పునర్జన్మ, కర్మ ఈ రెండింటి సిద్ధాంతాలే దీనికి ఆధారాలు. మతవ్యాప్తి కొరకు దండయాత్రలు జరపనిది ఒక్క హిందూ మతస్తులు మాత్రమే. హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరే మతంలోనూ కులాలు అనేవి లేవు.



– డాక్టర్ అల్లా

అల్లుడి ఇంటికి పోలేక చెట్టు క్రింద చేరి కొడుకు కోసం ఎదురు చూస్తూన్నది. తల్లికి ఆ కొడుకు ఎంత వరకు న్యాయం చేకూర్చగ లదు.

అంబరీష్ మనస్సు వికమైంది.

దాక్షాయణి కాఫీ కప్పు అందిస్తూ "వంట్లో బాగుందా" అలా వున్నారేమిటి ఆతృతగా ప్రశ్నించింది.

"దాయణీ" నీవెంత వరకు చదువుకు న్నావు అని అడిగాడు.

"ఇప్పుడు నా చదువు గురించి ఎందుకు "

'చెప్పాలి'

"ఎనిమిదో క్లాసు"

"అంతేనా" అన్నట్లు చూస్తుంటే.

"దాక్షాయణి సిగ్గుసిగ్గుగా ఎనిమిదో క్లాసు లోనే పుష్పవతి నయ్యాను.. ఆ తరువాత స్కూలుకు వెళ్లలేదు".

"నీవు అమ్మాయిలతోపాటు చదువుకో టెన్త్ పరీక్ష వ్రాయి" అన్నాడు.

కళ్లు పెద్దవిచేసి చూస్తున్న భార్యతో

నామీద నీకు ఏమాత్రమైన ప్రేమ, గౌరవాలుంటే వచ్చే సంవత్సరానికి టెన్త్ పరీక్ష పాస్ అవుతావు.

"తప్పదా"

'తప్పదు.'

* * *

అంబరీష్ ఉద్యోగం నుంచి రిటైర్డ్ అయినాడు. రిటైర్డ్ అయ్యే నాటికి బాధ్యత లన్నీ ముగించుకున్నాడు. పెద్దవాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం. పెళ్లి అయ్యింది. ఒక అమ్మాయి.

ఇద్దరు అమ్మాయిల్లో పెద్దది టీచర్‌గా, చిన్నది బ్యాంకు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.

స్త్రీకి ముఖ్యంగా ఆర్థిక స్వాతంత్ర్యం వుండాలి అప్పుడే జీవితంలో నిజమైన ఆనందం. స్త్రీ సంపాదనపరురాలైతే సమస్య లు చ్చిపోయే సమస్యలు ఎదురవ్వవని అంబరీ్ నమ్మకం.

'ఏమండీ' పూలు వచ్చాయి అని దాక్షా యణి పైసలు అడిగింది. "చూశావా దాయణీ" పూలకి కూడా భర్తపై ఆధారపడి వున్నావ్. నేను మంచివాడ్ని కనుక నీకు పూలు కొని పెట్టాను. నీవు వుద్యోగం చేస్తూ డబ్బు సంపాదిస్తూ వుంటే నీ అంతట నీవు పూలు కొనుక్కుంటావు, జాజులు కొంటా వు, గులాబీలు కొంటావు.

నీ పిల్లలకి నీ ఇష్టమైనవి కొనవచ్చు. పండక్కి నీ వాకు కొత్త బట్టలు కొంటావ మకో ఎంత థ్రిల్లింగ్‌గా వుంటుందో వూహించు"

'ఇప్పుడు నాకె రు వుద్యోగం యిస్తారండీ'

"హిందీ ప క్షలు వ్రాయి" టీచరుగా వుద్యోగం వేయి ను.

దాక్షాయణిని ప్రోత్సహించాడు.

ఆ ఇంట్లో ందరూ పోటీపడుతూ వుద్యోగాలకు వె రు. ఉద్యోగం చేస్తున్న అమ్మాయిలకు ట్నం లేకుండా పెళ్లిళ్ల జరిగిపోయాయి.

అంబరీష్ లేనిపోని ఆడంబరాలకి పోక సింపుల్‌గా పెళ్లిళ్ల చేసి మిగిలిన డబ్బు అంతవరకు వాళ్ళు సంపాదించిన డబ్బు అల్లుళ్లకి ఇచ్చాడు. వాళ్లు బోలెడు ఆనంద పడ్డారు.

* * *

అంబరీష్ రిటైర్డ్ అయ్యేనాటికి స్వంత ఇల్లు కట్టుకుని అందులో చేరిపోయాడు. ప్రక్కన చిన్న పోర్షన్ అద్దెకు ఇచ్చాడు.

ఆ ప్రక్కవాటాలోని రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ త్యాగరాజు భార్య సౌదామినితో చేరాడు.

పూర్వంనాటి పందిరి మంచం, ఉయ్యాల బల్ల తప్ప చెప్పుకునే వస్తువులు ఏమీ లేవు.

"మీరేనా! ఇంకెవ్వరు లేరా"! దాక్షాయణి స్నేహపూర్వకంగా పరామర్శించింది.

"చివరికి మిగిలింది మేమిద్దరమే" తమాషాగా అన్నాడు త్యాగరాజు.

ఇంచుమించు అంబరీష్ అంత వయస్సువాడే అయినా త్యాగరాజు పదేళ్ల పెద్దవానిలాకున్నాడు.

ఇంచుమించు అందరి పరిస్థితి అలాగే వుంది.

రెక్కలు రాగానే ఎగిరిపోతున్నారు.

కొడుకులైతే ఇంట్లో వుంటారని లేదా కొడుకు దగ్గర వృద్ధాప్యంలో వుండవచ్చు అన్న ఆశతో కొడుక్కి ప్రాముఖ్యత ఇవ్వడమైంది.

ఇప్పుడు అలాటి ఆశలు పెట్టుకోకూడదు.


మన దేశంలో కూడా వృద్ధులైన తల్లిదండ్రులకు ఆ సమస్య ఎదురవుతుంది.

ఆ కాలనీలో పెద్ద బంగళా లాంటి ఇంట్లో వున్న వృద్ధ దంపతులు గుర్తుకు వచ్చి ఆ మాట అన్నాడు అంబరీష్.

కావలసినంత డబ్బువున్నా, ఆప్యాయతకు, ఆదరణకు లోటు— మనవళ్లు— మనవరాళ్లతో ఆడుకుంటూ ఆనందంగా, విశ్రాంతిగా గడపవలసిన సమయంలో బిక్కుబిక్కుమంటూ పలకరించే వాళ్లు లేక... కొందరు.

.

చచ్చిపోయాక తలకొరివి పెట్టవలసిన కొడుకు విదేశాల నుండి సమయానికి రాక అంత్య క్రియల కోసం క్షోభిస్తున్న ఆత్మల మాటేమిటి!



అందుకే మా ఆవిడకు చెప్పాను "ఎవ్వరు వచ్చినా రాకపోయినా ఆ రోజు సూర్యాస్తమయానికి దహనకాండ పూర్తి చేయాలని"

"ఇప్పుడా మాటలెందుకు"

"జీవితం సంధ్యకు చేరుకుంది. ప్రాణం ఎప్పుడు అస్తమిస్తుందో ఏమో" వీరిమాటలు అలాగే వుంటాయి. రండి వదినా ఈ రోజు భోజనం మా ఇంట్లోనే సౌదామినిని ఆప్యాయంగా పిలిచింది.

అంబరీష్, దాక్షాయణుల ఆదరణకు వారి హృదయాలు వూరడిల్లాయి.

* * *

ఉగాది వచ్చేసింది.

చూస్తుండగానే మళ్లీ పండుగ వచ్చింది.

ప్రమిదలు ఎండబెట్టుతున్న సౌదామిని నిట్టూర్చింది.

పండుగలు వస్తుంటే ఎంత ఆనందం. నెల నుంచే హడావుడి మొదలు.

ఇంటికి సున్నాలు— శుచి, శుభ్రం— కూతుళ్లకి, అల్లుళ్లకి కొత్తబట్టలు కొనటం— రోజూ షాపింగ్‌కు వెళ్లి ఏదో ఒకటి, కొత్త వస్తువు, కొత్తబట్టలు కొనటం, కూతుళ్లు, అల్లుళ్లతో ఇళ్లంతా సందడిగా ఉండేది.

ఆ సంతోషంలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందో తెలిసేది కాదు. వచ్చింది వచ్చినట్లు ఖర్చు అయిపోయేది. పిల్లల కోరికలు తీర్చటం, వారిని సంతోషపరచటమే వారి ధ్యేయంగా ఉండేది. వారి తాహతుకు మించిన కోరికలు, తెలివితేటలకు మించిన చదువులు చదువుతామని అడియాసకు పోయారు. "పెద్దవాడు ఐ.ఎ.ఎస్. తప్ప మరో ఉద్యోగం చేయనన్నాడు" రెండోవాడు డాక్టర్ చదువుతాను, తరువాత స్టేట్స్‌కి వెళతాను అన్నాడు.

పెద్దవాడు నాలుగు సంవత్సరాలు వృధా చేశాడు. ప్రిలిమినరి పరీక్ష కూడ పాస్ కాలేదు.

చిన్న వాడు మూడుసార్లు ఎంసెట్ వ్రాశాడు. సీటు రాకపోతే వున్న సీట్లన్నీ రిజర్వేషన్‌లో పోతున్నాయి అంటూ వుద్యమాన్ని లేవదీశాడు. ఎలాగో అతికష్టం మీద ఆయుర్వేద కాలేజీలో సీటు దొరికింది కాబట్టి గండం గడిచింది అనుకున్నాడు త్యాగరాజు.

ఇక కూతుళ్లు— చదువు సాగలేదు. డిగ్రీ దాకా రాలేకపోగా— పవరు—హోదా వున్న వాళ్లనే చేసుకుంటాం. అలాంటి, ఇలాంటి ఉద్యోగాలైతే మాకు పెళ్లి వద్దు అని ఖచ్చితంగా చెప్పేశారు.

వారు కోరిన వరుళ్లను తెచ్చి పెళ్లి జరిపించేసరికి వున్నది కాస్తా కరిగిపోయింది.

ఉండటానికో ఇల్లు వుందనుకోటానికి కూడా నోచుకోలేదు. తాతలనాటి విశాలమైన ఇల్లు అమ్మి అప్పులు తీర్చారు. పరువు కాపాడుకున్నారు.

నిలువ నీడలేక వున్న తల్లీ తండ్రిని ఏ కొడుకు ఆదుకోలేదు. ఏ కూతురు ఆశ్రయమివ్వలేదు. ముసలివాళ్ల పీడ ఎక్కడ తగులుతుందోనని దూరంగా తొలగిపోయారు.

ఇవ్వటానికి వారి దగ్గర ఏమీ మిగలలేదు.

వృద్ధులు, పేదవారు వారిని చేరదీయటం చిన్నతనంగా వుంది.

ఆస్తినే కాదు— వారి శక్తినీ ధారపోసి సమస్తమూ పిల్లలే అనుకొన్న తల్లిదండ్రులు చేదైపోయారు.

భర్తకు తెలియకుండా పిల్లలకి ఎన్నో కొనిపెట్టింది.

భార్య తాహతుకు మించి ఖర్చు చేస్తుంటే ఏమీ అనలేదు. పిల్లలకేగా కొనిపెడ్తా అని సరిపెట్టుకున్నాడేకానీ రేపటి గురించి తలచలేదు త్యాగరాజు.

తన బిడ్డలు రత్నాలు, నలుగురు నాలుగు మెతుకులు పెడితే వారి కడుపు నిండదా!

కృష్ణా! రామా అనుకుంటూ శేష జీవితం వారి దగ్గర ఆనందంగా గడిచిపోదా! అని తలచారే కానీ... ఇలా.. ఇలా అవుతుందని ఏ మాత్రం వూహించలేదు.

ప్రక్క వాటాలో ఫోన్ మ్రోగింది.


సౌదామిని ఆలోచనకి అంతరాయం కలిగింది.

అంబరీష్ ఫోన్ ఎత్తి 'హలో' అన్నాడు.

''ఆ..బాగున్నాం తల్లీ'' అని ఫోన్‌లో పలికి: ''దాయణీ— చిన్నమ్మాయి అని చెప్పాడు. దాయణి అప్పటికే భర్త దగ్గరకు చేరుకుంది.

''అమ్మ బాగుంది! కాస్త ఆయాసం— ఎండా కాలం కదా! మామూలే'...! రమ్మంటావా... మీరే రండి... అన్నయ్య, వదిన వస్తున్నారు.. ఇదిగో మీ అమ్మకి ఇస్తున్నా!'' అంబరీష్ ఫోన్ చేతికి ఇచ్చేలోపువే ఫోన్ అందుకుంది. 'అమ్మా! చిన్నారి! అంతా కులాసావా! మీరు రావటం లేదా! నా గ్రాండ్‌సన్ అమ్మమ్మని జ్ఞాపకం చేస్తున్నాడా! ఇప్పుడు వంట్లో కాస్త నలతగా వుంది. ముక్కుతూ మూలుగుతూ ఇప్పుడెందుకు చిన్న పిల్లాడి దగ్గర వుండటం అంత మంచిది కాదు'' దగ్గుతుంది.

ఆ మందు వాడుతున్నా.. జూన్‌లో వస్తాంలే.



## కర్చీఫ్‌లు

'నువ్వు ఈ వ్యక్తి దొంగతనం చేశాడంటున్నావు, అతను దొంగిలించిన ఇక్కడి వస్తువుల్లో నీకు సంబంధించినవి ఏమైనా గుర్తు పట్టగలవా!' జడ్జి బోనులో సాక్షిని అడిగాడు.

'తప్పకుండా సార్. కర్చీఫ్‌పై 'పి' అని వుంది అది నాదేనండి' అన్నాడు సాక్షి కర్చీఫ్ చూపిస్తూ.

అది సాక్ష్యంగా చెల్లదు. అలాగయితే నా దగ్గర కర్చీఫ్‌పైన కూడా 'పి' వుంది చూడు' అని జడ్జి తన దగ్గర కర్చీఫ్ చూపించాడు.

'అయితే నా కర్చీఫ్‌లు రెండు పోయాయండి' సర్దిచెప్పాడు సాక్షి.

—పద్మావతీదేవి (నిడుబ్రోలు)

"మీ ఆయన్ని ఏమనుకోవద్దు.. చీర తీశావా!— పట్టుచీర వేస్తూ— తరచూ పెట్టె లో మూలగటం తప్పు! ఏ కలర్ అయినా చెప్తా— పండుగ బాగా చేసుకోండి— టపాకాయలు కాల్చేప్పుడు జాగ్రత్త— అప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసు కదా!

'దాయణీ' ఇది లోకల్ కాల్ లాగా మాట్లాడుతున్నావు! అక్కడ మీటర్ తిరిగి పోతుంది. అంబరీష్ హెచ్చరించాడు.

"సరె సరే! ఫోన్ మీ నాన్నకి ఇస్తున్నా" అల్లుడుగారు అంటూ ఫోన్ భర్తకి ఇచ్చింది.

"హలో! బాగున్నాం బాబు! ఏమాత్రం వీలున్నా వచ్చేయండి! ఆ.. థాంక్యూ, విష్ ది సేమ్" ఫోన్ పెట్టేవాడు.

ఫోన్ సంభాషణ విన్న సౌదామిని భర్తతో —

"ఇంటిగలవాళ్లు ఎంత అదృష్టవంతులు! అంబరీష్‌గారు పోస్ట్‌మాస్టర్‌గా చేసి రిటైర్ అయినారు! సుఖంగా వున్నారు! వారికే సమస్యలు లేవు.

'మనం ఏ పాపం చేశామని! వున్నదంతా అమ్ముకొని అద్దె ఇంట్లో వుండవలసిన కర్మ పట్టింది.

"ఎందుకా! ఏ పిల్లలు రాబందులు. ఆ పక్షులైనా చచ్చినాకా పీక్కుతింటాయి— వాళ్లు మనం బ్రతికి ఉండగానే పీక్కుతిన్నారు" త్యాగరాజు తల పట్టుకున్నాడు.

* * *

"ఉగాది" రోజు.

అంబరీష్ పిల్లలంతా వచ్చారు— చిన్నమ్మాయి మధ్యాహ్నం భోజనాల వేళకు చేరుకుంది.

"వుండలేకపోయాను" అంటూ తండ్రి భుజంపై వాలిపోయింది.

అందరూ తల్లీ తండ్రికి బట్టలు తెచ్చారు. చేతిక్రరలాంటి గిఫ్ట్‌లు తెచ్చారు.

దాక్షాయణి సంవత్సరంలో అప్పుడప్పుడూ కొనిపెట్టినా వస్తువులు కొత్త బట్టలు— యిస్తుంటే— ఇవన్నీ మాకెందుకు అంటూ వారిస్తున్నారు. వారు చేస్తున్నది ఆఫీసర్ ఉద్యోగాలు కాదు. అయినా సంతోషంగా ఉన్నారు. వారిలో తృప్తి కనిపిస్తుంది.

వాళ్లున్న రెండు మూాదురోజులు సందడిగా ఉంది— హాయిగా గడిచిపోయింది.

బిడ్డల్ని సాగనంపి తిరిగి వచ్చిన అంబరీష్ దంపతులతో "మీరు అదృష్టవంతులు. రత్నాల వంటి బిడ్డల్ని కన్నారు" త్యాగరాజు అన్నాడు.

అంబరీష్ దయగా త్యాగరాజు భుజంపై చేయివేసి "బ్రదర్ మనం ఇల్లు కట్టేటప్పుడు ముందు ప్లాను వేసుకుంటాం. ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుంది. నూరేళ్ల జీవితానికీ ఒక పద్ధతి ప్రకారం ప్లాను వేసుకోవాలి".

"జీవితంలో ఒక్క మనమే కాదు... భార్య బిడ్డలు... తల్లిదండ్రుల బాధ్యత మనదే. క్రమ పద్ధతిలో వారి జీవితాలు తీర్చిదిద్దవలసిన బాధ్యత మనది.

'నా జీవితంలో తారసపడిన కొందరి జీవితాలు నాకు జ్ఞానోదయ మయ్యాయి."

"నేను లేకపోతే నా భార్య ఎలా జీవితం సాగిస్తుంది అనుకున్న రోజు వెళ్లి 'జీవిత

భీమా' చేశాను. చినచిన్న మొత్తాలు పొదుపు చేశాను.

మనం ఏమిటో! మన పరిస్థితి ఏమిటో తెలియపరుస్తూ వచ్చాను. పిల్లల ముందు నా ఆర్థిక పరిస్థితులను దాచుకోటానికి ప్రయత్నించలేదు.

పిల్లలతో స్నేహంగా వుంటూ— ప్రేమను చూపాను. గురుభక్తి, దేశం అంటే గౌరవం— తల్లిదండ్రుల మమకారం ఎలాంటిదో తెలియపరిచాను— నేర్పాను— ప్రతివారికి ఆర్థిక స్వాతంత్ర్యం వున్న గౌరవం— విలువలు చూపాను.

అంతే నేను చేసింది''.

'బ్రదర్ ఇప్పుడు మనం చేయవలసింది ఇంకా వుంది'.

అరవై సంవత్సరాలు ఏమంత వయస్సనీ!


మనకున్న జీవితానుభవంతో విజ్ఞానంతో వలుగురికి వుపయోగపడే కార్యాలెన్నో చేయవచ్చు! చేద్దాం.

మళ్లీ కొత్త జీవితం ప్రారంభిద్దాం''.

అంబరీష్ మాటలు త్యాగరాజు దంపతులకు ఎంతో వూరటను కలిగించాయి.

అంత వరకు వున్న హృదయభారం తీరిపోయిమనసంతా వెలుగు నిండిపోయింది.

*



## వేలిముద్రలు

వేలిముద్రల సహాయంతో నేరస్తులను గుర్తించవచ్చని 1890లో సర్ ఫ్రాన్సిస్ గాల్టన్ అనే ఆయన కనుగొన్నాడు. నేరపరిశోధన రంగంలో వేలిముద్రల బ్యూరో భారతదేశంలో 1895లో ప్రారంభించబడింది. 17 లక్షల 50 వేల వేలిముద్రలలో కేవలం రెండు మాత్రమే పరస్పరం పోలివుంటాయి.



– డాక్టర్ ఆళ్ల